


నవభూమి

పాలమూరు

అనుబంధం

10 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


### ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన

# ఒక వరం

- విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను వినియోగించుకోవాలి
- భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి.రజని






**వనపర్తి ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)** ప్రాథమిక హక్కులు రాజ్యాంగం కల్పించిన ఒక వరం అని వనపర్తి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి. రజని అన్నారు. వనపర్తి పట్టణంలోని బాలుర షెడ్యూల్ క్యాస్ట్ షెడ్యూల్ ట్రైబ్ వసతి గృహాలలో వనపర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారని, ఆ అలవాటు నుండి ఎలా బయటపడాలో సూచించే తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థచే రూపొందించబడిన లఘు చిత్రాలను విద్యార్థులకు చూపించారు. చట్టాలను వివరించడంలో భాగంగా వినియోగదారుల చట్టం, బాల్యవివాహాల చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, బాల కార్మికుల చట్టం సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఏం.రఘు, వసతి గృహం సిబ్బంది సత్యనారాయణ, శివశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ఎస్పీని కలిసిన

### బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు



**వనపర్తి ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)** వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ ని బిసి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి బీసీ ఉద్యమ సమస్యలు పరిష్కారం గురించి చర్చించడం జరిగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థలు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో కల్పించాలని ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేస్తున్నామని, అదేవిధంగా ప్రైవేటు విద్యాలయాల్లో విద్యార్థులపై మానసికంగా అణచివేస్తుండడం వల్ల ఆత్మహత్యలు జరుగుతున్నాయని, వీటిపట్ల విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని కలిగించే విధంగా విద్యార్థులకు శిక్షణను ఇచ్చే విషయమై చర్చించడం జరిగింది. యువకులు మాదకద్రవ్యాలు గుట్కాల బారినపడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ ప్రాణాలు కోల్పోతున్నారని సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని, జూన్ మాసంలో యువకులకు సామాజిక చైతన్యం కార్యక్రమం చేస్తూ " యువజన వికాసం - భవిష్యత్తు " గురించి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో సూచించారు. "నేరాలను తగ్గించడం - సామాజిక శాంతి నెలకొల్పడం " అంశం పై శిక్షణ తరగతులకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమడబాకుల రామన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, బి సి ఎఫ్ మైనారిటీ విభాగం ఆర్ఎమ్ హెఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖదీర్ పాష, బి సి ఎఫ్ కొత్తకోట మండల అధ్యక్షులు దారమోని గంగాధర్ ముదిరాజ్, బి సి ఎఫ్ మైనారిటీ విభాగం ఆర్ఎమ్ హెఫ్ కొత్తకోట మండల అధ్యక్షులు షేక్ మైనోద్దీన్ , బి.సి ఎఫ్. యువజన విభాగం బీసీవైహెఫ్ కొత్తకోట పట్టణ అధ్యక్షులు షేక్ ముషారఫ్ తదితరులు పాల్గొన్నారు.

### పెంచిన గ్యాస్ ధరలు వెంటనే

# తగ్గించాలని సీపీఎం నిరసన




# రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం పక్కా



# ప్రత్యేక ఇమినేషన్, ట్రైనింగ్ కార్యక్రమాన్ని సందర్శించిన వనపర్తి జిల్లా వైద్యాధికారి

## వ్యాక్సిన్లు పొందని పిల్లల ఇంటింటిని సందర్శించి వారి వివరాలను సేకరించాలి

## వనపర్తి జిల్లా వైద్య అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాస్





**వనపర్తి ఏప్రిల్ 09 (నవభూమి ప్రతినిధి)** ప్రత్యేక ఇమినేషన్ కార్యక్రమం ట్రైనింగ్ ను మంగళవారం వనపర్తి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే డాక్టర్ శ్రీనివాసులు, వనపర్తి జిల్లా ఇమ్యూనియేషన్ అధికారిని డాక్టర్ పరిమిల ఈ ప్రత్యేక వ్యాక్సిన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మొదటి దశ ఏప్రిల్ 21 నుంచి 28 వరకు, రెండవ దశ మే 21 నుంచి 28 వరకు, మూడవ దశలో జూన్ 23 నుంచి 30 వరకు నిర్వహిస్తారని వారు తెలిపారు. తప్పిపోయిన క్రమం తప్పకుండా వ్యాక్సిన్లు పొందని పిల్లలను ఇంటింటిని సందర్శించి వారి వివరాలను సేకరించి, వ్యాక్సిన్లు పొందని గర్భవతులకు, పిల్లలకు వ్యాక్సిన్ అందించుటకు కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం రూపకల్పన చేయాలని వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అల్లే డాక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు.

# వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం విజయవంతం

**మాగనూరు నవభూమి :** వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో మాగనూరు మండల కేంద్రంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాగనూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ప్రారంభించారు. రాంరెడ్డి లయన్స్ ఆసుపత్రి సౌజన్యంతో వాకిటి శ్రీహరన్న సేవా సమితి ఆధ్వర్యంలో దాదాపుగా 130మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 52 మందికి కంటి చికిత్సలు అవసరమునన‌ట్లు గుర్తించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఉచితంగా నిర్వహించడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ వైద్య నిపుణులు జ్యోతి, సత్యంగౌడ్, ఖాజా, నాయకులు వేణు గౌడ్, ఆనంద్, లక్ష్మణ్, చక్రపాణి, ఉదయ్, సమితి సభ్యులు రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం పక్కా

**గద్వాల నవభూమి :** కాంగ్రెస్, బీజేపీ ఒకే గొడుగు కింద పనిచేసే పార్టీలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. వారి టార్గెట్ అంతా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. పార్టీ విడిచి వెళ్లిన వారి స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభను జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులకు నిరంజన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి గ్రామగ్రామాన సమావేశాలు, సోషల్‌మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలు, ప్రజలను సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. 25 ఏండ్ల బీఆర్ఎస్ ప్రస్థానాన్ని రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరారు. తెలంగాణ ఆస్తి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్14 ఏండ్ల ఉద్యమ చరిత్ర, 10 ఏండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా మారిందని అన్నారు. కానీ కొంతమంది కుట్రలు, కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయినప్పటికీ



ప్రజల్లో కేసీఆర్, బీఆర్ఎస్‌కు అభిమానం తగ్గలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. అబద్ధపు హామీలు ఎరవేసి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమేనని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఆక్రోశంతో ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే ఓటమి తప్పదని భావించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలను వాయిదా వేస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ప్రజలు ఓటు వేసి బాధపడుతున్నారని అన్నారు. కేసీఆర్ విలువ, బీఆర్ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చిందని అన్నారు. తెలంగాణ సమాజం ఎప్పటికీ కాంగ్రెస్‌ను నమ్మదని చెప్పారు.

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే

# తగ్గించాలని సీపీఎం నిరసన

**గద్వాల నవభూమి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తా వద్ద గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని, ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్‌పై రూ. 50లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు . పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరలపై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి




ధరలను తగ్గించాల్సింది పోయి, కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతూ వారి కొనుగోలు శక్తి క్షీణించిందని అన్నారు. ధరలు పెంచుకుంటూ పోతే పేదల జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు చందు, నరేష్, నంద హరి, గోవింద్, పరుష రాముడు, టి నరేష్, ఆనంద్, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు .

# పాఠశాలను సందర్శించిన ఉన్నత విద్యా మండలి చైర్మన్

**తిమ్మాజీపేట :** తిమ్మాజీపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి మంగళవారం సందర్శించారు. హైదరాబాద్ నుంచి నాగర్ కర్నూల్ వెళ్తున్న ఆయన, మార్గమధ్యంలో తిమ్మాజీపేట ఆగి, పాఠశాల స్థితిగతులను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల వివరాలు, తరగతి గదులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను, గత పరీక్షల్లో ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణ శెట్టి,



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.